క్లుప్తంగా

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న రుడా చైర్ పర్సన్ షర్మిలారెడ్డి

రాజమహేంద్రవరం సిటీ: ఎంఎస్ఆర్ ఫాలో వర్స్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు ఎస్కే షరీఫ్, ఎస్కే బాషా నేతృత్వంలో శుక్రవారం ఆజాద్ చౌక్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవకు ప్రజలందరూ ముందుకు రావాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిత్యం మజ్జిగ, బార్లీ, తాగునీరు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకుడు హబీబుల్లాఖాన్, వైఎస్సార్ సీపీ నాయకులు గుదే రఘు నరేష్, మేడబోయిన సునీల్, బీసీ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ పాల్గొన్నారు.

దుప్పట్ల వితరణ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న యోగా గురువు శ్రీనివాస్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం నగరంలోని విశ్వేశ్వర స్వామిగుడి నుంచి పుష్కరాలరేవు ఫుట్‌పాత్ వరకూ ఉన్న నిరుపేదలకు శుక్రవారం సాయంత్రం యోగా గురువు శ్రీనివాస్ వంద దుప్పట్లను పంపిణీ చేశారు. మానవసేవే మాధవ సేవ అనే నినాదంతో ప్రజలకు ఏఅవసరం వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

జగన్ సీఎం కావడం ముస్లింల అదృష్టం



దర్గాలో దువా చేస్తున్న ఆరిఫ్ తదితరులు

సీటీఆర్ఐ: జగనన్న లాంటి ముఖ్యమంత్రి దొరకడం రాష్ట్రంలోని ముస్లింలు చేసుకున్న అదృష్టమని జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ కొనియాడారు. విజయవాడ నుంచి హజ్‌యాత్రకు వెళ్లే మన రాష్ట్రానికి చెందిన యాత్రికులకు ఎటువంటి అదనపు భారం పడకుండా ఒక్కొక్కరికి రూ.80 వేలు చొప్పున సుమారు రూ.15 కోట్లను విడుదల చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముస్లింలకు ఎంతో మేలు చేస్తున్న జగనన్నకు అంతా మంచే జరగాలని నెల్లూరులోని బారాషహీద్ దర్గాలో దువా చేశారు. సున్నితమైన విషయాన్ని సైతం రాజకీయంగా రాద్ధాంతం చేయాలన్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు సద్బుద్ధిని ప్రసాదించి, మంచి దారిలో నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా దర్గా ముజావర్లు కమిటీ సభ్యులు మహమ్మద్ ఆరిఫ్‌ను సత్కరించారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణ



తాము గీసిన చిత్రాలతో విద్యార్థులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): మాటలలో చెప్పలేని అనేక భావాలను చిత్రంతో వ్యక్తం చేయవచ్చని మన ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకుడు ఇజ్జిన వినోద్ కుమార్ అన్నారు. స్థానిక ఇన్నీసుపేట శాఖా గ్రంథాలయంలో రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం వేసవి శిక్షణ తరగతులు కొనసాగాయి. లైబ్రేరియన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

స్టాలిన్‌కు సత్కారం

కడియం: రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించిన జేగురుపాడు సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్‌ను శుక్రవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్టాలిన్‌ను శాలువా, పూలమాలలతో అభినందించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి బాబూ రాజేంద్ర ప్రసాద్, సేవాస్తంభ్ జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్, ఫిలాంత్రోఫిక్ సొసైటీ వ్యవస్థాపకులు అద్దంకి రాజయోనా, ఉసురుమర్తి రామారావు పాల్గొన్నారు.

సుందరయ్యకు నివాళి

ప్రకాశం నగర్: స్థానిక పేపర్ మిల్లు వద్ద గల బీటీఆర్ భవన్‌లో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ మూర్తి అధ్యక్షత వహించగా, సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన కేంద్రాలు

- ఉత్సాహంగా వేసవి తరగతులు
- ఆసక్తి చూపుతున్న పిల్లలు

ప్రకాశం నగర్: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా సేవలు అందిస్తున్నాయి. నిత్యం పాఠకులకు సేవలందిస్తూనే.. వేసవిలో ప్రత్యేకంగా పిల్లల కోసం విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నాయి. సెలవుల్లో ఆటపాటలతో గడిపే చిన్నారులకు చదువుతో పాటు వివిధ రకాల అంశాలపై శిక్షణ తీర్చిదిద్దుతున్నాయి. ఏపీ పౌర గ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని దానవాయిపేట మహిళా గ్రంథాలయం, శాఖా గ్రంథాలయం, సీతంపేట గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ తరగతులు ఈ నెల 8 నుంచి ప్రారంభమయ్యాయి. జూన్ 11 వరకు సుమారు నెల రోజులు జరిగే ఈ తరగతుల్లో చిన్నారులకు తెలుగు పద్యాలు, చందమామ కథలు, శతక పద్యాలు, గణిత సూత్రాలు, స్పోకెన్ ఇంగ్లిషు, ఇంగ్లిషు గ్రామర్ తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే పిల్లలకు వారంతపు పరీక్షలు నిర్వహించి, వాటిలో ప్రతిభ కనబరిచిన వారికి పుస్తకాలు, పెన్నులు బహుమతులుగా అందజేసి, ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంటర్నెట్ ప్రభావం అధికంగా ఉండడంతో చిన్నారులు ఆన్‌లైన్ గేమ్‌ల వ్యసనం బారిన పడుతున్నారు. ఈ తరుణంలో పుస్తక పఠనంతో వారికి విజ్ఞానాన్ని అందిచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వేసవి శిక్షణ శిబిరాలు చిన్నారులతో కళకళలాడుతున్నాయి.



దానవాయిపేట గ్రంథాలయంలో వేసవి శిక్షణకు హాజరైన విద్యార్థులు



యోగా శిక్షణ

తల్లిదండ్రుల ప్రోత్సాహం

వేసవి శిక్షణ శిబిరాలను పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ 4 గంటల పాటు ఆయా గ్రంథాలయాల్లో సుమారు 20 నుంచి 40 మంది విద్యార్థులు పలు అంశాల్లో శిక్షణ పొందుతున్నారు. చదువుతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించే యోగా శిక్షణ కూడా ఇస్తున్నారు. చిత్ర లేఖనం, పేపర్‌తో క్రాఫ్ట్ బొమ్మల తయారీపై అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణకు వచ్చిన విద్యార్థులకు తాగునీరు, డ్రింక్స్, స్నాక్స్‌ను అందిస్తున్నారు.

పిల్లల ఆసక్తి



వేసవి శిక్షణ తరగతులపై విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. చదువుతో పాటు ఇతర అంశాల్లో ఇస్తున్న శిక్షణ కారణంగా వారిలో సృజనాత్మకత, పోటీతత్వం పెరుగుతోంది. గణిత సూత్రాల్లో మెళకువలు, స్పోకెన్ ఇంగ్లిష్ నేర్చుకోవడం వల్ల పోటీ పరీక్షల్లో సులభంగా విజయం సాధించవచ్చు.

– అబ్బిరెడ్డి చంద్ర పద్మాదేవి, దానవాయిపేట మహిళా గ్రంథాలయ అధికారి

శిక్షణ బాగుంది



వేసవి తరగతుల్లో చదువుతో పాటు యోగా, బొమ్మల తయారీ, చిత్ర లేఖనం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. నాతో పాటు చెల్లిని కూడా తరగతులకు తీసుకువెళ్తున్నాను. వేసవి సెలవుల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ హాజరవుతున్నాను. యోగాలోని పలు ఆసనాలను, సూర్యనమస్కారాలను ఇక్కడ నేర్పిస్తున్నారు.

– సుకన్య, ఆరో తరగతి

పన్ను బకాయిలను వసూలు చేయాలి

రాజమహేంద్రవరం సిటీ: నగరపాలక సంస్థకు రావాల్సిన బకాయిలను త్వరితగతిన వసూలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని కమిషనర్ దినేష్‌కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగరపాలక సంస్థ ఉప కమిషనరు, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పరిపాలనా కార్యదర్శులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పరిపాలనా కార్యదర్శి తమ సచివాలయ పరిధిలోని బకాయి వున్న పన్ను చెల్లింపుదారులను వ్యక్తిగతంగా కలిసి, పన్నులు బకాయి లేకుండా వసూలు చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన ఇళ్లను, అదనపు కట్టడాలను గుర్తించి వెంటనే పన్ను విధించి తద్వారా నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచాలన్నారు. ఇప్పటివరకూ గుర్తించిన అన్ని ఇళ్లకు జూన్ 15వ తేదీలోగా పన్ను విధించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఖాళీ స్థలాల పన్నులు విధించాలన్నారు. షాపులను సమయానుసారం క్రమబద్ధీకరిస్తూ వేలం నిర్వహించటంతో పాటు అద్దెలను వెంటనే వసూలు చేయాలన్నారు. సమావేశంలో రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్–1 కె.మురళీకృష్ణ, పరిపాలనా కార్యదర్శులు పాల్గొన్నారు.

పకడ్బందీగా విద్యాకానుక పంపిణీ

కంబాలచెరువు: జగనన్న విద్యా కానుక పంపిణీని అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జోన్ – 2 ప్రాంతీయ విద్యా సంచాలకులు జి.నాగమణి అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని స్టోరేజ్ పాయింట్‌ను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్ అత్యంత కీలకమని, స్టాక్ వచ్చిన వెంటనే నమోదు చేయడం, సంబంధిత చలాన్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల స్థాయిలో నాణ్యతా పరిశీలనకు కమిటీని ఏర్పాటు చేశామని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్.. ఆర్జేడీకి వివరించారు. అనంతరం స్టాక్ వివరాలను పరిశీలించారు. ఆమె వెంట రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎం.తిరుమలదాస్, సమగ్ర శిక్షా సీఎంవో శ్రీనివాసరావు, ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవీఎం సుబ్రహ్మణ్యం, సీఆర్పీలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.



జేవీకే కిట్ స్టాక్‌పాయింట్‌ను పరిశీలిస్తున్న ఆర్జేడీ నాగమణి

పూర్తిస్థాయిలో డ్రైనేజీల ఆధునీకరణ

- ఎంపీ భరత్ రామ్
- నగరంలో ప్రధాన కాలువల పరిశీలన

రాజమహేంద్రవరం సిటీ: వర్షాకాలం రాకముందే డ్రైనేజీలన్నింటినీ పూర్తిస్థాయిలో ఆధునీకరించాలని ఎంపీ మార్గాని భరత్ రామ్ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని ప్రధాన నల్లా ఛానల్ తదితర వాటిని నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ ప్రధానంగా ఈ డ్రైనేజీలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మార్పు చేయాలన్నారు. ఏటా వర్షాకాలంలో కొన్ని ప్రాంతాలు మునిగి, నగర వాసులకు కష్టాలు తప్పడం లేదన్నారు. ఆ సమస్య నుంచి బయట పడేలా ఆర్ఎంసీ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఎస్ఈ తదితర అధికారులు నివేదికలు తయారు చేసి కార్యాచరణ చేపట్టాలన్నారు. నల్లా ఛానల్ నుంచి గోదావరిలోకి మురుగు నీరు, చెత్తా చెదారం వెళ్లకుండా చూడాలన్నారు. ప్రధాన డ్రైనేజీల్లో చెత్త పడకుండా వాటిపై ఇనుప పలకలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం హుకుంపేటలోని నేషనల్ రిజర్వ్ కన్జర్వేటర్ ప్రాజెక్టు (ఎన్ఆర్సీపీ)ను ఎంపీ భరత్‌రామ్, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ ఇన్‌ఛీఫ్ పి.ఆనందరావు పరిశీలించారు. మురుగునీటిని శుద్ధి చేసే ఈ ప్లాంట్ ప్రస్తుత సామర్థ్యం 30 ఎంఎల్డీ కాగా 50 ఎంఎల్డీకి పెంచేందుకు అవసరమైన నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఈ పాండురంగారావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ ఏ.సుధాకర్, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, బర్రె కొండబాబు పాల్గొన్నారు.



కాలువను పరిశీలిస్తున్న ఎంపీ భరత్ రామ్

మూగజీవాల సంరక్షణకు కృషి

రాజమహేంద్రవరం సిటీ: మూగజీవాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ సత్య గోవింద్ పిలుపు నిచ్చారు. లలితా నగర్‌లో శుక్రవారం పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్, నామన వాసు ఆధ్వర్యంలో నామన ధనరాజు జ్ఞాపకార్థం మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు కుండీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యగోవింద్ మాట్లాడుతూ ఎక్కడైనా మూగజీవాలు ప్రమాదంలో ఉన్నా, అస్వస్థతకు గురైనా 1962 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని వాటిని సంరక్షిస్తామన్నారు. పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు మాట్లాడుతూ నామన వాసు సేవలను కొనియాడారు. ఐదేళ్లుగా మూగజీవాల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టుతో కలిసి మంచినీటి కుండీలను అందించే బృహత్తర కార్యక్రమం చేస్తున్నారన్నారు. ఈ ఐదేళ్లలో సుమారు 650 కుండీలను అందజేశామని, ఈ ఏడాది మరో వందకుండీలను పంపిణీ చేస్తున్నామన్నారు. జంతు ప్రేమికులు విశ్వనాథ్ గోపికాంత్ మాట్లాడుతూ మూగజీవాలను హింసించడం, హతమార్చడం అతి పెద్ద నేరమన్నారు. వాటిని ప్రేమించి మానవత్వం చాటుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అనూప్ జైన్, పింటూ జైన్, రాజ్ కొటారియా, అమీర్ పాషా పాల్గొన్నారు.



కుండీలు పంపిణీ చేస్తున్న పంతం కొండలరావు తదితరులు

డెంగీ, మలేరియాపై అవగాహన అవసరం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): డెంగీ, మలేరియా జ్వరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా అధికారి జి.వీర్రాజు అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన స్థానిక 16వ డివిజన్ వాంబే కాలనీలో ఇంటింటా సర్వే జరిపారు. ఈ సందర్భంగా ఇళ్లలోని నీటిట్యాంకులు, పూలకుండీలు, ఫ్రిజ్‌ట్రేలలో ఉన్న లార్వాలను గుర్తించి యాంటీలార్వాల్ ఆపరేషన్ చేశారు. పరిసరాల్లో మురుగునీరు లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఇంటిలోని నీటి నిల్వలను తొలగించాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలను ఉపయోగించాలన్నారు. జ్వరం అనిపించిన వెంటనే దగ్గరలోని యూపీహెచ్‌సీలకు వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అశోక్ చంద్ర, మున్సిపల్ యారిటామాలజీ సూపర్‌వైజర్లు ఎస్‌పి ప్రసాద్, పీవీఎస్‌వీఎస్ సారథి, శానిటరీ సెక్రటరీలు కె.శ్రీనివాస్ కుమార్, కె.మణికంత, హెల్త్ సెక్రటరి బి.వెంకటలక్ష్మి, శానిటేషన్ మేస్త్రి డి.కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి వీర్రాజు

సినిమాలు



శ్యామల	: అన్ని మంచి శకునములే
సూర్యమినీ	: గార్డెయన్స్ ఆఫ్ దిగెలాక్సీ
సూర్యప్యాలెస్	: ఫాస్ట్అండ్‌ఫ్యూరియస్10
స్వామి	: బిచ్చగాడు–2
శివజ్యోతి	: కస్టడీ
అనుశ్రీ	: విరూపాక్ష
రాజా	: ఫాస్ట్అండ్‌ఫ్యూరియస్10
అశోక	: ఉగ్రం
ఊర్వశి	: సింహాద్రి
రంభ	: ది కేరళస్టోరీ
మేనక	: రామబాణం
అప్సర	: ఫాస్ట్అండ్‌ఫ్యూరియస్10
నామవరం	
వీఎస్ మహల్	: బిచ్చగాడు–2
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	: ఫాస్ట్అండ్‌ఫ్యూరియస్–10
కడియం	
వెంకట సూర్య	: బిచ్చగాడు–2

21, 28 తేదీల్లో టెన్నిస్ టోర్నమెంట్

ప్రకాశం నగర్: స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులోని ఎస్‌కేబీబీ టెన్నిస్ అకాడమీ గ్రౌండ్‌లో ఈనెల 21, 28 తేదీల్లో యూత్ స్పోర్ట్స్ రిక్రియేషనల్ వైఎస్సార్ రాజమండ్రి ట్రోఫీ జోనల్ లెవెల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నట్లు టెన్నిస్ గురు టోర్నమెంట్ నిర్వాహకుడు పి.గజేంద్ర శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 21న అప్పర్ 7, అప్పర్ 10 బాల బాలికల విభాగంలో, 28న అప్పర్ 12, అప్పర్ 14 విభాగంలో పోటీలు జరుగుతాయన్నారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి



హర్షకు నగదు అందజేస్తున్న రాంబాబు రెడ్డి

కడియం: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఆర్ఆర్ ఆటోమొబైల్ అధినేత రాంబాబు రెడ్డి అన్నారు. కడియం గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ పేరాబత్తుల వెంకన్న కుమారుడు హర్ష నాగదుర్గ ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో 600 మార్కులకు 560 మార్కులు సాధించి కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం ఆర్ఆర్ ఆటోమొబైల్ అధినేత రాంబాబు రెడ్డి తమ సంస్థ తరఫున రూ. ఐదువేలను ఆ విద్యార్థికి బహుమతిగా అందజేశారు. మెకానిక్ వృత్తిలో ఉన్న తన తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన హర్షను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజయ గౌతమి మెకానిక్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మెకానిక్ సోదరుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాంబాబు రెడ్డి.. ఇలా నగదు ప్రోత్సాహకాలు అందజేయడం స్ఫూర్తిదాయమన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం, కడియం పరిసర గ్రామాలకు చెందిన పలువురు టూవీలర్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

కాలువ పూడికతీత పనుల పరిశీలన

రాజమహేంద్రవరం రూరల్: హుకుంపేట వరలక్ష్మీ కాలనీ వెనుక నుంచి బొమ్మూరు బాలాజీపేట వరకు ఉన్న కాలువ పూడికతీత పనులను శుక్రవారం సాయంత్రం ఏపీ గ్రీనింగ్అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పరిశీలించారు. పూడికతీత పనులు చేపట్టకపోవడంతో వర్షాకాలంలో పంటపొలాలు మునిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బొమ్మూరు, హుకుంపేట గ్రామపంచాయతీ నిధులతో పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షాల వల్ల గోదావరి ప్రవాహం అధికంగా ఉండడంతో నేతాజీ నగర్, హుకుంపేట సావిత్రీ నగర్ తదితర ప్రాంతాలు నీటమునిగాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఎస్‌టీపీ ప్లాంట్ నుంచి బొమ్మూరు నేతాజీనగర్ వరకూ జేసీబీని ఏర్పాటుచేసి పూడికతీత పనులు చేపట్టాలని నగరపాలకసంస్థ ఎస్ఈకి ఫోన్‌లో ఆదేశించారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.30 కోట్లు మంజూరు చేశారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు ఎస్.శ్రీనివాసరెడ్డి, జి.వెంకటరావు, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను, హుకుంపేట సొసైటీ అధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు కురుమళ్ల అంజనేయులు, పార్టీ నాయకులు ఎలుగొండ లక్ష్మి, కేవీ సుబ్బారెడ్డి, మత్సేటి ప్రసాద్, పెయ్యల రాజేష్, బీదం రాజు పాల్గొన్నారు.



పూడిక తీత పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

ఆర్‌టీఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలిగా సత్యభామ

ప్రకాశం నగర్: ఆర్‌టీఐ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ రాయవరపు సత్యభామ నియమితులయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గార్డ్స్ ఫర్ ఆర్‌టీఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పటిష్టత కోసం పాటుపడతామన్నారు. సమావేశంలో సంఘం జాతీయ మహిళా కన్వీనర్ ఆకుల విజయభారతి, రాష్ట్ర కన్వీనర్ బి.సంజీవరావు, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్టు అమీర్ పాషా పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌కు నివాళి

కంబాలచెరువు: జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కోటిపల్లి బస్టాండ్ వద్దనున్న మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ.రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 1994లో మద్యపాన నిషేధాన్ని అమల్లోకి తెచ్చిన ఎన్‌టీఆర్ పాలకులకు ఆదర్శప్రాయుడన్నారు. డాక్టర్ చైతన్య శేఖర్, అధ్యక్షుడు ఎన్.రవిబాబు మాట్లాడారు.

వృద్ధుల హక్కుల పరిరక్షణపై సదస్సు



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష కుమారి

కంబాలచెరువు: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులు, ఎన్‌జీవో సంస్థలతో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి మాట్లాడుతూ వయసు పైబడిన తల్లిదండ్రులను మర్యాదగా, ప్రేమగా చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉంటుందన్నారు. వారి కనీస అవసరాలను సమకూర్చక పోయినా, అగౌరవంగా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు వృద్ధులకు ఉందన్నారు. దీనికోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆర్డీవో ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. నల్సా వారి వయోవృద్ధులకు న్యాయ సేవల పథకం 2016పై వివిధ రకాల దస్తావేజులు, వాటి రద్దు ప్రక్రియలు, రివర్స్ మార్టిగేజ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సదస్సులో డిజబుల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.కామరాజు, జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మదన్ మోహన్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ ప్రజాసంక్షేమ వేదిక ప్రెసిడెంట్ అశోక్ కుమార్ జైన్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వీర్రాజు, పారా లీగల్ వలంటీర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

మహానాడు స్థలం పరిశీలన

కడియం: ఈనెల 27, 28 తేదీల్లో మండలంలోని వేమగిరిలో టీడీపీ మహానాడు జరగనున్న స్థలాన్ని ఆ పార్టీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పార్టీ నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు సత్యానందరావు, జ్యోతుల నవీన్, ఆదిరెడ్డి వాసు తదితరులు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సభా ప్రాంగణం, పార్కింగ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.

PUBLIC NOTICE

Instructed by my clients Church of God of Prophecy International Cleveland, Tennessee, USA, by its Power of Attorney holder Mr. G S Anand and its Governing Board Members **Mr. K.Samuel and Mr. Yegi Raju** the General Public is hereby cautioned that Mrs. Soni Sunand along with others who had no right or title to the Schedule Properties is trying to sell the same for their benefit and to cause loss to the Church and the mission. My client states that the following Schedule Property is the asset of Church of God of Prophecy International and is the subject matter of **A.S No.568/2017** on the file of the Hon'ble High Court of Amaravati and also **O.S.No.215/2016** on the file of the District Judge, Rajahmundry. There is also an Injunction order in **S.R.O.P.No.1866/2015** restraining Rev. Devarapalli Vijay Sunand and **Mrs. Devarapalli Soni Sunand** from selling or transferring the scheduled property.

Hence, the General Public is hereby cautioned not to enter into any transaction with regard to the below schedule property either with **Mrs. Devarapalli Soni Sunand** or anybody claiming through them since they have no right, title or interest in the schedule property which is also pending in litigation. My client instructs that anybody entering into transaction in respect of the schedule property with anybody is doing so at their risk and cost and will be held liable for both Civil and Criminal legal consequences.

SCHEDULE "A" PROPERTY

East Godavari District, Rajahmundry Municipal Corporation, AnalaVenkataApparao Road,
(a) The Bible place Church and the House situated at A.V.A. Road bearing Door No's 54-6-3
(b) The Play ground with D.NO: 54-10-12 at AVA Road, Rajahmundry.
(c) The Building called Girls Dormitory and Shops, bearing D.No 54-6-4, all surrounded by compound wall within the **boundaries- NORTH** : Road, **SOUTH**: A.V. Apparao Road **EAST**: Road, **WEST**: Road.

SCHEDULE "B" PROPERTY

East Godavari District, Rajahmundry Municipal Corporation, AnalaVenkataApparao Road, building bearing D.No. 30-1-22 known as BoysDormitory within the **following boundaries** : **NORTH** : A.V.A Road, **SOUTH** : Neighbour's House, **EAST** : Road, **WEST** : Neighbour's House.

Place: HYDERABAD — **SUBRAHMANYAM KURELLA**
Advocate, Flat No. 105, L.B.K Nivas, Barkatpura, Hyderabad- 27.